# రెంటికీ మధ్యగా మల్లె అంటు

సూ రి వి జ య రా మ య్య

1945 వ సంవత్సరం మే ఎనిమిదో తేదీని జపానువాడు రంగూన్‌కు దోసెడు నీళ్లు వదిలిపెట్టి పలాయనమంత్రం పఠించాడు.

ఆ నెల 29 వ తేదీని సూర్యోదయసమయానికి సుమారు మూడువేలమంది వివిధదళాలకి చెందిన భారతసైనికులతో 'సోంటే' అనే పేరుగల ఒక ఆంగ్లేయనౌక, తనకు మార్గగామిగా ఒక చిన్న పాగరూఢ సారథియగా కలకత్తాలోని హుగ్లీ నదిమీద ప్రిన్సెప్ రేవునుంచి ఒకదీర్ఘరవం చేసి పూర్వదిశగా పయనమైంది.

ఎక్కడికి పోతుందీ అనే ప్రశ్న వేయటం సైనికశాసనానికి వ్యతిరేకం. కాని బర్మాకే అని అందరూ ఉద్దేశ్యపడ్డారు.

నగరపు కృత్రిమసౌందర్యాన్ని దాటి సహజసుందరమైన ప్రదేశంలో ఒడుదుడుకులు లేకుండా మందగమనంతో, వంపులు లేకుండా సేరుగా హుగ్లీలో ప్రయాణం చేస్తున్నది ఓడ.

కొబ్బరి తోటలూ, వివిధజాతుల వృక్షాలూ, అక్కడక్కడ ఋష్యాశ్రమాలలాగా ఒంటరిగా ఉన్న పర్ణకుటీరాలూ, స్వస్తిక్ నమూనాలో కట్టబడిన పెద్దభవనాలూ, మైలుకొకటీ, అరమైలుకొకటి మెల్లిగా వెనక్కి తప్పుకుంటున్నయ్.

ఒక యింటిముందు పన్నెండేళ్ళ కుర్రాడూ, ఆరేళ్ళపిల్లా నుంచుని చిలిపితనంఅంతా బయలుపడేట్టు మమ్మల్ని చేతుల్తో పిలుస్తున్నారు. ఒక యింటి వసారాలో ఒక గృహస్థు చంటిబిడ్డను ఎత్తుకుని తర్జనితో బిడ్డకు ఓడ చూపెడుతూ నిలబడ్డాడు.

దూరాన్నుంచి ఓడరాకను గమనించిన చిన్న చిన్న పడవలవాళ్ళు నదీగర్భానవున్న తమ పడవల్ని తొందర తొందరగా తెడ్లువేసి ఒడ్డు పట్టిస్తున్నారు.

మోకాళ్లవరకూ చీరలు పైకి ఎగదోపి, రవికలతో బిగించి కట్టిన పాలిండ్ల నడుమనించి పైటలు మెడమీదుగా పైకి పోనిచ్చి, నెత్తిన చుట్టుకుదురుగా చుట్టి, తీరాన వున్న పడవలలోని సామాను దింపటానికి వచ్చిన కొందరు పడుచులు ఓడ పది గజాలదూరం వుండవగానే తమ పని ఆపి, ఓడ పది గజాలదూరం దాటిపోయేదాకా సుందర మందహాసాలతో నిలిచి చోద్యం చూస్తున్నారు.

దూరాన ప్రాతః సూర్యకాంతి నదీగర్భాన పడి ప్రతిబింబిస్తోందో ఏమో, నదిఅంతా ఒకే తెలుపుగా కనిపించి ముందు దారి గోచరమే కావటం లేదు.


ఓడ పైభాగాన ఒడ్డుకేసి తిరిగి కూర్చుని ఈ దృశ్యాలు తిలకిస్తున్నాను. నా భుజం ఎవరో తట్టి "నమస్కార్ బాబూజీ" అన్నారు. తిరిగి చూశాను.

"చక్రవర్తిగారా, యిదేమి, ఈ మిలిటరీ దుస్తులేమి, యింత చిక్కిపోయారేం. యిందులో ఎప్పుడు చేరారూ? రంగూన్‌లో వుద్యోగం వదిలేశారా, ఏమిటీ వ్యవహారం, కూర్చోండి" అని ప్రశ్నలు కురిపించేశాను.

దుస్తులు వేసినతీరు మిలిటరీకి కొత్తవాడని చెప్పక చెప్తున్నయి. బుజంమీద వున్న అక్షరాలు బర్మా తపాలదళము అని తెలియచేస్తున్నై.

ఆ ముఖం ఉత్సాహకరంగా లేదు. ఇన్ని ప్రశ్నల్లో దేనికీ సమాధానం చెప్పక ప్రక్కన వచ్చి కూర్చున్నాడు.

ఇందుభూషణ్ చక్రవర్తి రంగూన్‌లో పోస్టాఫీసులో గుమాస్తాగా వుండేవాడు. అతని భార్య బర్మాదేశపు భారతీయ యువతి. మంచి అందగత్తె


ప్రసవము రెట్టింపు క్షేమకరము—
అంటు వ్యాధినుండి
రక్షించుకొనుడు
'డెట్టాల్'ను వాడి అంటువ్యాధి నుండి రక్షించుకొనమని డాక్టరు నాకు చెప్పెను
భర్త డాక్టరు సలహా ప్రకారము చేయును
అందుచే..
ప్రసవ సమయమున 'డెట్టాల్'ను నమ్మియుండవలెననియు అన్ని సమయములందు ఇంటిలో 'డెట్టాల్'ను ఉంచుకొనమనియు నేను స్త్రీలందరకు సలహానిత్తును
అంతయు సరిగానే జరిగినది. నిజంగా 'డెట్టాలే' ఆమెకు అంటువ్యాధిరాకుండా చేసినది
అని డాక్టరు గారు చెప్పుచున్నారు
ANTISEPTIC
DETTOL
NON-POISONOUS GERMICIDAL
'DETTOL'
TRADE MARK
అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్ 20—1, చెట్లా రోడ్, కలకత్తా.

చక్రవర్తిగూడా సుందరుడే. ముఖం ఎల్లప్పుడూ మందహాససుందరంగానే వుండి ప్రసన్నత తాండవిస్తూవుంటుంది. ఎంత అందగాడో అంత సత్పురుషుడుగూడాను. వాళ్ళిద్దరికీ నవ్వులతో వెన్నెలలు విరజిమ్మేటి ఒక రెండేండ్ల బాలారత్నం. వాళ్ళ ముగ్గుర్నీ ఒకచోట ఉండగా చూశామో ఆదృశ్యాన్నుంచి దృష్టి మరలించటానికి మనసొప్పదు.

సుమారు నాలుగేండ్లక్రితం యీయనతో నాకు పరిచయం జరిగి, కొద్దిరోజుల్లోనే మా యిద్దరి మధ్య మరవరాని స్నేహం ఏర్పడ్డది.

పైన వ్రాసింది నాలుగేండ్ల క్రితపు చక్రవర్తి పూర్వగాథ.

యిపుడు కనిపించింది అదే చక్రవర్తి తన స్థితిలోని మార్పునుగురించి మరొకసారి పృచ్ఛ చేయబడి అతను యిలా చెప్పాడు.

'దాదాపు మూడుసంవత్సరాలయింది, నా స్థితిలో మార్పు సంభవించి. మా అత్తవారిది రంగూన్‌కు నలభైమైళ్ళదూరంలో వున్న ఒక పల్లె. నా అర్ధాంగి నా యింటికి వచ్చినంతర్వాత మేమిద్దరం విడిగా ఉండనే లేదు. మా దాంపత్యంలోని అన్యోన్యత యితరత్రా ఉండడం అరుదు. నా అదృష్టంకొద్దీ ఆ రంభ నాకు దొరికినందుకు నేనెంతో గర్వపడుతుండేవాణ్ణి. ఆమెకుగూడా నా యెడల సరిగా యిదే అభిప్రాయము ఉంటూ ఉండేది.

“అవి జపానువారు బర్మాను ఆక్రమించుకుంటున్న రోజులు. మా అత్తగారికి కేన్సర్ వ్యాధి ప్రాప్తించిందనీ, కొన్నాళ్ళపాటు అమ్మాయిని పంపమనీ మా మామగారు కోరగా కొంత ఉపేక్షించిన్నీ తుదకు ఆయన స్వయంగా వచ్చి బ్రతిమిలాడగా మేము ఆ వూరు వెళ్ళి కొన్నాళ్లు వున్నాము. అక్కడ స్థితియొక్క అవకతవకవల్ల నేను ఒంటరిగానే తిరిగిరావలసి వచ్చింది. వచ్చేటప్పుడు కొద్దిరోజుల్లోనే తప్పక దాన్నీ పిల్లనీ పంపుతామని వాగ్దానం తీసుకుని తిరిగివచ్చాను.”

“పట్టుమని నెలరోజులు కాలేదు. జపాను వాళ్లు చురుకుగా రంగూను సమీపించే ప్రయత్నంలో వున్నారనే వార్తలు రాగా, నా భార్యను తీసికొనివచ్చేద్దామని బయలుదేరాను. బయలుదేరిన బస్సు సగందూరం వెళ్ళి వెనక్కు తిరిగి వచ్చేసింది. నేను వెళ్లవలసిన ఊరు అప్పటికే జపాను దురాక్రమణకు లోనైందనీ తామాక్రమించినంత వరకూ వారు అటునుంచి యిటూ, యిటునుంచి అటూ రాకపోకలు బంధించేశారనీ తెలిసింది.

“పిడుగువంటి ఈ వార్త నన్ను క్షోభపెట్టింది. నా హృదయాకాశంలో కారుమబ్బులు కమ్మించింది. నా జీవితపథంలో చీకట్లు దూకాయి.

“జపానువాళ్లు వస్తున్నారు. అగ్నివర్షాలు కురిపిస్తారు. జీవితాలమీద ఆశవుంటే రంగూన్ విడిచి మీమీ దేశాలకి పొండి అని పట్టణంలో ఘోష మొదలయింది. చాలామంది భారతీయులు అపుడే మూటాముల్లె సద్ది ఓడలెక్కారు.

“నాకు మాత్రం ఆలోచన తెగలేదు. స్వదేశం వెడలి భార్యకు దూరం కావడమా లేక యిక్కడే వుండి ప్రాణాలు త్యజించడమా? నేను మరణించడమనేది నన్నుగురించి ఆశాసౌధాలు నిర్మించుకున్న నా అర్ధాంగికి నిరాశ కల్పిస్తుంది. పోనీ స్వదేశం వెళ్ళి ప్రాణాలు కాపాడుకుందామా భార్యకు దూరమై పోయి మళ్లీ ఎపుడన్నా కలుసుకోగలుగుతామో లేదో అని చింత.

“ఈ ఆలోచనలు వేధించి వేధించి నన్ను తీవ్ర జ్వరానికి గురిచేసినవి. జ్వరతీవ్రత నన్ను బాహ్యజ్ఞానశూన్యునిగా చేసింది. నా జ్వరమూ, స్మృతిహీనతాలోని వీలూ అదనూ చూసుకుని అదివరకే స్వదేశం రమ్మని సలహా యిచ్చిన నా మిత్రులు నన్ను తెలిసీ తెలియనిస్థితిలో కలకత్తా చేర్చేశారు.

“అప్పట్నించీ యిండియా బర్మాదేశాలమధ్య అన్నివిధాల రాకపోకలూ తెగిపోయినయి.

“ఈవిధంగా మాదంపతులలో దుస్సహమూ, దీర్ఘమూఐన వియోగం ప్రాప్తించింది.

“సుమారు నాలుగు నెలలక్రితం బర్మాలో తపాలాశాఖలో పనిచేసిన వాళ్ళందరికోసం బర్మా తపాలాదళమనేది ఒకటి ఏర్పరచినట్లు మిలిటరీ ప్రకటనలు వచ్చాయి. భార్యావియోగంతో కుందుచున్న నాకు ఈ ప్రకటన అంధకారబంధురమైన నట్టడవిలోని బాటసారికి కరదీపిక దొరికినట్లయింది. దీనిలో చేరితే ఎప్పటికైనా బర్మా వెళ్లకపోము అనే వుద్దేశ్యంతో చేరిపోయాను.”

చక్రవర్తి విషాదగాథ ఆగిపోయింది. ఓడ మందగమనం విడిచి పొట్టిగుర్రమంత వేగంతో, నదీగర్భాన్ని చీల్చుకుని పోయేటప్పుడు శ్రవణసుఖమైన చిన్నచిన్నధ్వనులు కల్పిస్తూ సాగుతున్నది. సముద్రంలో ప్రవేశించటానికి కొన్ని మైళ్లు యివతల వున్నాము. నది అయినప్పటికీ ఆ స్థలంలో

"కళ ఇంకు"

చక్కని లిపి కళ. ఈ కళ నభ్యసించుటకు వలయు ఉపకరణములు మంచి కలము, నాణ్యమైన ఇంకు. విశ్వాసనీయమైన అన్ని రకముల పేనాలకు వాడదగినది కళ ఇంకు.




1. కళ ఇంకు సరిగా జారును.
2. కళ ఇంకు వ్రాయుచుండగనే ఆరును
3. నీలవర్ణములో వ్రాసినను కాంతివంతమైన నలుపుగా మారును.
4. కాంతి పోదు.

అన్ని రకములు ప్రకాశవంతమైన రంగులలో దొరకును.

యస్. విశ్వనాథం & కో.,
44, బందరువీధి, జి. టి., మద్రాసు.


దాని వెడల్పు నాలుగు అయిదు మైళ్ళకు తక్కువ వుండదు. చిన్న చిన్న పిట్టలు చిత్రవిచిత్రములైన నడకలు తీర్చి వరుస చెదరకుండా వంకరపోకుండా, శిక్షణ పొందిన చోదకులచే నడపబడే విమానాలవరుసలవలె ఎగురుతూ పోతున్నాయి. నదీ మధ్యంలోంచి కొన్ని చేపలు పైకి ఎగిరి తమకోసం కాచుకుని నీటిపైన ఎగురుతున్న పిట్టలకు అందకుండా తప్పించుకుని తిరిగి నీటిలో మునుగుతున్నాయి. వేసంగిఎండ నెత్తి మాడుతున్నా నీటిమీదుగా వచ్చే చల్లనిగాలి ఎండని తెలియనియ్యటంలేదు. చక్రవర్తికి దృశ్యాలేవీ గోచరించటంలేదు. అతని హృదయసముద్రంలోని ఓడ తుపానుగాలికి కొట్టుకుంటున్నది. అతడు ఆ దృశ్యాల్లోనే లీనుడయి వున్నాడు. కొంచెంసేపటికి తెప్పరిల్లి "యిది బర్మాకే పోతుంటూరా అండీ" అని అడిగాడు. ఇటూ అటూ ఎవరూ లేకుండా చూసి ఓడ రంగూన్‌కే సరాసరి పోతుందనీ, అతని యూనిట్ రంగూన్‌లోనే వుంటుందనీ, మా యూనిట్ రంగూన్‌కి పదిమైళ్ళదూరంలోవున్న యిన్సీన్‌లో వుంటుందనీ నాకు తెలిసిన మిలిటరీ రహస్యం అతనికి తెలియజేసి కొంత ఊరట కల్గించాను.

శత్రుభయం శత్రుభయం అంటూ ముక్కు మూలిగి మూడు రోజులలోగానే చేరవలసిన ఓడ ఆరు రోజులకుగాని చేరలేకపోయింది. ఆరో రోజు ఐరావతిలో లంగరువేశారు. జూన్ మూడో తేదీని మేము మా గమ్యస్థానాలకి చేర్చబడ్డాము.

ఈ అయిదారురోజులూ నన్ను చక్రవర్తి విడిచి వుండలేదు. విడిచిపోయేటపుడు సాధ్యమైనంత త్వరలో అతన్ని రంగూన్‌లో కలుసుకుంటానని మాట యిచ్చాను.

నూతన శిబిర నిర్మాణప్రయత్నాంవల్లా, గొప్ప గొప్ప సైనికాధికార్లు మా యూనిటు తనిఖీకోసం తరుచు వస్తూవుండటంవల్లా, అదీగాక మాకు వేసాలతో కొందరు జపానువాళ్ళు రోడ్లమీద తిరుగుతూ భారతీయస్త్రీల యెడల అత్యాచారాలు సల్పుతూ ఉండటంవల్లా మాకు నెలరోజులవరకూ శిబిరపు హద్దులు దాటి వెళ్ళడానికి అనుమతి దొరకలేదు.

నెలగడువుదాటాక ఒకరోజు అనుజ్ఞ తీసుకుని చక్రవర్తిని చూడ్డానికని వెళ్ళాను. వెళ్ళడం వెళ్ళడం చేప్ పోస్టాఫీసుకే వెళ్ళాను. కాని నా మతిమండి



పడకకుర్చీలో కూర్చుని ఉన్నాడు.
పక్కనే నుంచుని బుట్టగౌనుతో

ఆ పూట ఆదివారం అయింది. అయినా కొంతమంది గుమాస్తాలు పని చేస్తూనే వున్నారు. చక్రవర్తి మాత్రం రాలేదని తెలిసింది. విచారించగా అతను ప్రత్యేకంగా అనుజ్ఞ తీసుకుని తన గృహంలోనే నివసిస్తున్నట్లు తెలిపింది. అతని అడ్రసూ అదీ సరిగా తెలుసుకుని బయలుదేరాను. అక్కడ మూడున్నర ఫర్లాంగుల దూరంలో డల్‌హౌసీ స్ట్రీటులోని అతని యిల్లు ఎక్కువ శ్రమలేకుండానే దొరికింది. నేను వెళ్ళేటప్పటికి చక్రవర్తి ముందువసారాలో పడకకుర్చీలో కూర్చుని వున్నాడు. ప్రక్కనే నుంచుని బుట్టగౌనుతో, చెవులకు నీలపురాళ్ళ లోలకులతో రెండుప్రక్కలా వేలాడుతున్న రెండు జడలతో, లేతగాన వెన్నెలలు విరిసే చిరునవ్వుతో బంగారుబొమ్మలాంటి అయిదారేండ్ల పిల్ల ఒకతె ఏదో కబుర్లు చెప్తోంది చక్రవర్తి ఆలకిస్తున్నాడు. నన్ను చూడడంతోనే చక్రవర్తి ఆహ్వానించి తగిన మర్యాద చేశాడు.

టీ యిత్యాదికాలు అయిన తర్వాత నన్ను యింటికి వెనకవున్న చిన్న ఆవరణలోకి తీసికెళ్లాడు. అక్కడ ఒకదృశ్యం నన్నాకర్షించింది.

పూర్తిగా ఎండి మోడయి నిర్జీవమై చిహ్నాలు మాత్రమే నిలువుకున్న ఒక మల్లె తీగా, దగ్గరలోనే సుమారు అటువంటి పరిస్థితుల్లోనే ఉండీ ప్రాణాలు మాత్రం కలిగియున్న ఒక గులాబి చెట్టూ, ఈ రెంటికీ మధ్యగా నిత్యదోహదంతో, క్రొత్త చివుళ్లతో నిత్యకల్యాణం పచ్చతోరణంగా కలకల్లాడుతూవున్న ఒక మల్లె అంటూ కనిపించినయి అక్కడ.

చక్రవర్తి సరిగా ఈ చోటివరకూ నడిచి ఆగిపోయాడు ఒక్క క్షణానికి "చూశారా" అన్నాడు.

తెలుసుకోవలసిన సంగతిలోని ప్రధానాంశం బోధపడి నేను మౌనం వహించాను.

చక్రవర్తి మళ్లీ అన్నాడు: "తన సహచరియైన మల్లెతీగ జీవితం చాలించిందని తెలిసీన్నీ యీ గులాబి యింకా ప్రాణాలు నిలువుకునేవుంది.. ఎంత కఠినహృదయమో ఆలోచించండి."

నే నన్నాను. "తన సహచరి గతించినా దానికి ప్రత్యక్ష చిహ్నమైన యీ చిన్నమల్లెఅంటు యొక్క యోగక్షేమాలకొఱకు ఆ గులాబి బ్రతికియుండటమే ధర్మం."

చక్రవర్తి ముఖంలో పైకి ఉబికివచ్చిన విచార ముద్ర గమనించిన నేను కొన్ని నిముసాలు మౌనంగానే ఉండిపోయినా, సంగతి విశదంగా తెలుసుకో-లని కుతూహలం వుండి నా కోరిక తెలియపరిచాను.

ఆయన చెప్పాడు. "మనం ఓడ దిగినవాడు కూడా నా భార్య జీవించియే వుంది. నాకు పదవులో లేదీవరకూ సెలవు దొరికింది కాదు. నా రాకకోసం ఎదురుచూసి చూసి తపించి మనసు వేధించగా కృంగి కృశించి తుదిగా నిస్పృహ చెంది నా అర్థాంగి-నా సర్వస్వమూ అయిన నా బిందు నన్ను ప్రాణావశిష్టుణ్ణిగా జేసి తాను గత ఆరవ తేదీని ఈ లోకాన్నించి విరమించింది."

ఇక దుఃఖం ఆపుకోలేక ప్రహరీగోడవద్దకు వెళ్ళి అటు తిరిగి నిలబడ్డాడు.

---

# శ్రీ పార్వతీ పరమేశ్వరౌ

[18-7-48 'ఆనందవాణి' ముఖచిత్రమునుచూచి]

శ్రీ కవిచక్రవర్తి, శతావధాని

• దోమా వెంకటస్వామిగుప్తగారు •

•

శ్లో॥ తపస్విసీవృత్తి మనోజ్ఞరూపాం
విమోయంతం త ముమాంసువాచా
లీలాధరిత్రీ సుర వేషయుక్తం
వందే మహాదేవ ముదారమీశమ్.

శ్లో॥ కరారవిందేన ధృతాక్షమాలాం
నిమీలితాఽఽకర్ణ విశాలనేత్రాం
సర్వస్వరూపాం హిమభూధరస్య
ఉమాం పవిత్రాం ప్రణమామి నిత్యమ్.

శ్లో॥ సమస్తలోకాధపతౌ హరే యా
పద్మాసనస్థా వినిబద్ధచిత్తా
అనుస్మరంతీ ప్రణమామి నిత్యం
హిమాచలాపత్య ముమాం శివాం తామ్.

శ్లో॥ విహాయ కుత్రాఽపి నిజోత్తమాంగ
భాస్వన్నిశానాయక మస్థిమాలాం
త్రిశూల మూర్వీ సురరూప మేత్య
యోభాతి గౌర్యర్థ మహం త మీడే.

శ్లో॥ జయతు నిజాధీశాఽర్థం
చాక్రాంతుల యా తపస్వినీ దేవీ
జయతు నిజాబ్జాక్ష్యంగం
క్రాంతుం భూదేవరూపకో దేవః.


# ఆనందవాణి

పోస్టుబాక్సు నెం. 1583

12, తంబుచెట్టి వీధి, మదరాసు-1

★

[ప్రచురణ : ప్రతి ఆదివారం]

సాలుచందా .... రు. 14/-
అర్ధసంవత్సర చందా రు. 7-8-0

(తపాలు వ్యయంతో సహా)

★

★ అరసంవత్సరముకంటె తక్కువ కాలానికి చందా అంగీకరింపబడదు.

★ 'ఆనందవాణి' చందాదారులకు దీపావళి సంచిక ఉచితం.

## చందాదారులు

మాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు వారి చందాదారు నంబరు తప్పక తెలపవలెను. లేకుంటే జవాబు ఆలస్యమవుతుంది. మనియార్డరు "మేనేజరు, ఆనందవాణి ఆఫీసు, 12 తంబుశెట్టివీధి, జి.టి. మద్రాసు" అనివ్రాయవలెను. వ్యక్తుల పేర పంపవద్దు.

—మేనేజరు.